# కథ

# నీళ్ళదారి

...దయం నుండి ఆముదం రాసుకుని ఎండలో కూర్చున్నంత చికాగ్గా ఉంది ఉషోదయ...ం. ఎంత చదువుకున్నా, లోకజ్ఞానం పెంచుకున్నా, ఎన్ని సిద్ధాంతాలకు ఆద్యంతాలు తెలిసినా అవసరం అనేది మని... మనసు మూలల్లో మూర్ఖత్వాన్ని ప్రేరేపిస్తుందని కిరణ్‌ను చూస్తే తెలుస్తోంది అనిపించింది.

''ప్లీజ్ ఈ ఒక్క సారీ నన్ను ప్రయత్నించనివ్వు'' అడిగాడు కిరణ్.

''వీలంటే వీలుకాదు మా ...న్నంత నాస్తికత్వం నేర్పించినా మీకోసం పూజల్లో పక్క...ర కూర్చుంటున్నా. ఇంటీరియర్ డెకరేషన్‌లో ఒక భా...ంగా దేవుడికి పూజ సామాను అమరుస్తున్నా మీరు ఏ...ధపడకుండా! కానీ ఇది నావల్లకాదు'' ఖచ్చితంగా చె...సింది భర్తకు ఉషోదయ.

''మంచి జరుగుతుందనుకు...ప్పుడు ఇలాంటివి అనుసరించి తీరాలి. జరిగితే జరు...తుంది లేకపోయినా నష్టం లేదు అనుకుని మొదలెడదా...' అన్నాడాయన.

''అది అసంభవం. ఇంతమ...ది జియాలజిస్టులు చూసి ఎక్కడా వాటర్ పాయింట్ ...దన్నప్పుడు ఈ పల్లెటూరతను ఏ ఇన్‌స్ట్రుమెంట్ ...గాజ్ చెయ్యకుండా వాటర్ పాయింట్ కనిపెట్టి తీర...డంటే నేను నమ్మనంటే నమ్మను'' అంది.

తనతో అవసరం లేకపోతే ఇం...గా తన అభిప్రాయం పట్ల ఆసక్తి చూపి తనను ఒప్పిం...చానికి ప్రయత్నించేవాడు కాదనీ, తన అవసరం ఉంది ...నుకే తనను కన్విన్స్ చేస్తున్నాడని ఉషోదయకు తెలు.... అందుకే తనూ మొండిపట్టు పట్టింది.

''ప్లీజ్ ఒక్క పది నిముషాలు ...లు. ఆ తర్వాత నీ అవసరం అంతగా ఉండదు'' అన...డతను.

ఇక అతని చేత మరీ బ్రతిమ...ించుకోవడం ఇష్టం లేక అయిష్టంగానే బయటకు నడి...ంది.

ఇరవై ఇరవై అయిదు మధ్యవ...సున్న యువకుడు ముందు రూమ్‌లో కూర్చున్నాడు.

ఇద్దర్నీ చూడగానే అతను శబ్ద... లేకుండా నవ్వాడు. కిరణ్ నవ్వినా ఉషోదయ నవ్వలేద... ముగ్గురూ కూర్చున్నాక ''ఇదిగో మా ఆవిడ చెయ్యి ...ాడండి'' అన్నాడు కిరణ్. ఇబ్బందిగా చూసింది ఉ...దయ కిరణ్ వంక. ఇలాంటివి నమ్మడం అంటే ము...ర్ఖత్వంలో లాస్ట్‌స్టేజ్ అని ఉషోదయ అభిప్రాయం. భ...రిక్వెస్టింగ్‌గా చూడడంతో చెయ్యి చాచింది. నుదుట ...బొట్టు, తెల్లలుంగీ, తెల్లలాల్చీతో అతను శుభ్రంగా, ...త్యేకంగా కన్పించినా ఉషోదయ మనసు ఒప్పుకోలేదు.

''పేరేమిటి?'' అన్నాడతను.

చెప్పాక నక్షత్రం, పుట్టినతేదీ ...డిగాడు. అవీ చెప్పాక దీక్షగా చేతిలోకి కాసేపలాగే చూసి ''గియమ్మ సేతిల నీళ్లజా...డ ఉంది'' అన్నాడతను. కిరణ్ మొహం వెలిగిపోయిం.... లాటరీ టిక్కెట్టు వచ్చినట్టు గుండె ఆనందంతో విశాలమయిపోయింది. అంత అనందమూ అం...తే అంత ఆనందమే మరి. అదృష్టవంతుడెవరయ్యా ఈ ...లమూరు జిల్లాలో అని ఎవరైనా అడిగితే ''పైసలు న్నో...డు గాదు. బంగ్లాలు గట్టినోడు గాదు. పొలమున్నో...డు గాదు. ఐదుగురు పెండ్లాలున్నోడు అసలే గాదు. వా...ని...న్న బోర్లలో నీళ్ళున్నోడు'' అని టక్కున సమాధాన...ం వచ్చేస్తుంది ఆ జిల్లాలో.

...న్నింటికన్నా నీళ్ళు తక్కువ కాబట్టి, ఏది తక్కు...వో దాని విలువ ఎక్కువగాబట్టి నీళ్ళ విలువ అలా పెరి...గి పోయింది. ''బతికి బట్ట కడితే నీళ్లమ్ముకుని బతకొచ్చు...'' అనెవరైనా అంటే అతిశయం కానేకాదు. ఐదు రూ...పాయలకు బిందెనీళ్ళు అమ్మిన వేసవి కాలాలు ఉన్నా...యి. ఇక్కడ బోరులో నీళ్ళున్నవాళ్ళు ట్యాంకర్లకు ట్యా...ంకర్లు చొప్పున అమ్ముకున్న సీజన్లు ఉన్నాయక్కడ.

...ందుకే ఉషోదయ చేతిలో నీళ్లజాడ ఉందనగానే కిరణ్ మొహం అమావాస్య చీకట్లో చిచ్చుబుడ్డిలాగా వెలిగిం...ది.

...షోదయ మాత్రం అలాగే నిరాసక్తతగా కూర్చుని ''ఇక చెయ్యి విడుస్తావా'' అన్నట్లు చూసిందతని వైపు.

...ప్పటికే ప్రతి ఏడాది ఒక్కొక్కరి చొప్పున జియాలజిస్...లు చూపించిన ఏడు పాయింట్లలో బోరు వేశా...ం. ఇంటి నానుకుని ఉన్న బత్తాయి తోటలో లక్షా య...భైవేలు ఖర్చయినా ఒక్కదాంట్లోనూ ఒక్క చుక్క నీరు పడలేదు. ఎలాగో ఆ తోట వేసిన పాపానికి ఎంతో ఖర్చుతో టాంకర్లతో నీళ్ళు పోసి ఆ తోటను పూ...పూసేవరకూ తెచ్చారు. అమ్ముదామంటే నీళ్ళు రే...రేటు రావడం లేదు. పోనీ పంటయినా వస్తుందా అం...టే పూసిన పూతంతా నీళ్ళు లేక రాలిపోతూంది. అసలు బత్తాయి తోట వేయాలనే ఆలోచన వచ్చినందుకు తనను, తన భర్తనూ, సలహా ఇచ్చిన మేనమామనూ బాల్కనీలోంచి తోటను చూసినప్పుడల్లా కొత్త కొత్త పదాలతో తిట్టుకుంటూనే ఉంటుంది ఉషోదయ. నీళ్ళ ఆశ వదులుకుని తోట కాపు గురించి మర్చిపోయి అది బీడయిపోయినా బాధపడకూడదన్న నిర్ణయం తీసుకున్నాక ఎవరో వచ్చి ఫలానా అతను నీళ్ళజాడ చెబుతాడని చెబితే అతన్ని తీసుకొచ్చిన భర్తను చూస్తే వెర్రెత్తక ఊరుకుంటుందా మరి ఉషోదయకు.

''మీ ఆడోళ్లకు నమ్మకం లేనట్ల గుపిస్తంది'' అన్నాడతను. కిరణ్ మాట్లాడలేదు. మూర్ఖత్వమో, మరేదో నీళ్లు పడితే చాలు అన్నట్లు ఉంది అతని పరిస్థితి. ఉషోదయ మొహంలో అపనమ్మకం కనిపించిందేమో.

''మాది బాలీశ్వరి మాత పరంపర. ఆదిశక్తి మా గురుమాత'' అన్నాడతను. స్త్రీ గురు పరంపర అనగానే కొద్దిగా ఆసక్తిగా చూసిందతని వైపు. ఎంతైనా జాతి లక్షణం వదులుకోలేక.

''ఎవరావిడ?'' ఇన్ఫర్మేషన్ కోసం అడిగింది.

''మాకు గీవిద్య నేర్పినాయన జగన్నాధస్వామి తం...కొండ కాడ మాదయపల్లిలో ఉంటుండే. ఆయన్కీవిద్య నేర్పిండు మాకు. ఆయన అవ్వ ఆయనకు విద్య నేర్పిందంట. మరి గామెకు ఎవ్వరు నేర్పింద్రో తెల్వది'' అన్నాడతను.

ఉషోదయ కాసింత ఉత్సాహం చూపించడంతో మళ్లీ మొదలెట్టాడు.

''గాయమ్మకు శానా 250 మంది శిష్యులు ఉండిండ్రంట! మా గురువు ఓనాడు గంగాపురంల- ''నా వెనుకే నడువుండ్రి'' అన్నాడు ముందుకు సాగుతూ.

ఎంత ప్రసన్నమైనా ఉషోదయకు ఇదంతా పిచ్చి తప్ప మరేం కాదు అనిపించింది. వెనకడుగు వేస్తున్న ఉషోదయను చూసి ''ఏందమ్మ పరేషాన్ల పడ్డవ్! గీయన్న ఈ సుట్టుపక్కన చానా ఊళ్ళల్ల నీళ్లజాడ చూపిండు. మన జిల్లాల గీయన్నకు మంచి పేరుంది'' అన్నాడా తోటమాలి.

''సర్లే ఊరుకో'' అన్నట్టుగా చూసిందతని వైపు. అతను కొబ్బరికాయ అలా పట్టుకుని ఆ చుట్టుపక్కలంతా తిరిగాడు. కిరణ్, తోటమాలి మాత్రమే కాక అక్కడ పనిచేసేవాళ్లందరూ వెనకాలే నడిచారు. అతని చేతిలోని కొబ్బరికాయ వైపు చూస్తూ. అది కాస్త దూరం వెళ్లాక అతని ప్రమేయం లేకుండానే చాచిన అర చేతిలోంచి ముందుకు జరిగి కిందకు ఒరిగింది. అతనేమయినా ట్రిక్స్ ప్లే చేస్తున్నాడేమోనని అతని అరచేతి వేళ్లవైపే చూస్తుండిపోయింది ఉషోదయ. అలా జరిగి జరిగి కొబ్బరికాయ కిందకు పడిన చోట అతను పాయింట్ చూపించాడు. కిరణ్ మొహంలో ఆశ మెరిసింది. ఉషోదయ మొహంలో అపనమ్మకం కదిలింది.

అతను అక్కడే కొబ్బరికాయ కొట్టి నీళ్ళు పోసి

పసుపూ, కుంకుమ పేశాడు. ఇదే పాయింట్‌లో 210 అడుగుల బోర్ వేయమని .5 వాటరుందని చెప్పి బయలుదేరాడు. కిరణ్ అతని అంతో ఇంతో ఇద్దామనే ప్రయత్నంలో ఉండగా అత ం ''నీళ్లు గిల్ల పడ్డనే ఇయ్యండి! గది సూద్యం నూట పదారు రూపా యలు జాలు'' అని ఉషోద యకూ, కిరణ్‌కూ చెప్పి వెళ్ళిపోయాడు.

కిరణ్ బోరువేసే ప్రయ త్నంలో పడడం చూసి. ''మంత్రాలకు చింతకాయ రాల్తాయంటే నమ్మే కాలం కాదిది. అనవసరంగా మరు మళ్ళీ పాతికవేలు ఖర్చుపెట్టి బోర్ వేయడం ండగ'' ఆపి తేల్చి చెప్పేసింది ఉషోదయ.

''ఈ ఒక్కసారీ చూద్దాం'' అని ఆ బోరింగ్ మిషన్ తెచ్చేపనిలో మునిగిపోయాడు. రాత్రి తెల్లార్లూ తోటలో బోరు వేసే శబ్దం వినిపిస్తూంటే ''చెప్పినా వినకుం మళ్లీ డబ్బు తగలేస్తున్నాడు'' అని గొణుక్కుంది. చెవిలో దూది పెట్టుకుని మఫ్లర్ చుట్టుకుని మరీ ప కుంది తెల్లవారేక తెల్లమొహం వేసుకు వచ్చే భర్తను ఊహించుకుంటూ. ప్పటికి అలా ఎంతో ఆశతో వెళ్లి ఎం నీర సంగా రావడం ఏడెనిమి సార్లు చూసింది గనక.

తెల్లవారుజాము కాక ండానే కాలింగ్ బెల్ కొడితే లేచి లుపు తీసింది ఉషోదయ. అప్పటికి బోరు శబ్దం ఆగిపోయింది. 'పీడా యిం ది' అనుకుంది.

ఒళ్లంతా మట్టితో మీద దుమ్ముతో గుమ్మం ఎదురుగా లబడ్డ భర్తను చూసి పక్కకు తప్ప ుంది. అతను షూస్ వదిలేసి బట్టలైః మార్చుకోకుండా బెడ్ మీద పడుకుంటే ఉషోద కు అర్థమైపోయింది. ఈసారి కూడా కిరణ్ ఆశ వమ యిందని తను చెప్తే విన లేదని కినుక కలిగింది.

''మంత్రాల కాలం కాది అని చెప్తే విన్నారూ! ఏదో పల్లెటూరివాళ్ళు నమ్మ్తారు కదా అని మీరు నమ్మితే గోతిలో పడకేం చేస్తా మీ డిగ్రీలిలా పనికిరా కుండా పోతాయని నేనెప్పుడు అనుకోలేదు సుమా'' అంది కొంచెం రెచ్చగొడుతూ. అతనేమీ మాట్లాడకపో వడంతో ''త్రై'' అంటే ''త్రై'' అనే భర్త నోరు మెదప కుండా ఉండిపోవడంతో జా ంది. అందుకే ప్లేటు ఫిరాయించేసింది.

''పోనిద్దురూ వెధవ డబ లు పోతే పోయాయి. దానికింత బాధపడాలా ఏమి ి? మనం బావుంటే బోల్డు సంపాయించుకోవచ్చు అంటూ ఓదార్చసాగింది. ఫోన్ మ్రోగడంతో వెళ్లి సీవర్ తీసింది.

''కంగ్రాచ్యులేషన్స్ సిస్టర్ మా వాడికియ్యండి. తోటలో బోర్ వాటర్ బ్రహ్మాం ంగా ఉందట కదా''



అని అవతలి గొంతు అడగడంతో భర్త చేతికి ఫోన్ ఇచ్చింది. అప్పటినుండీ సాయంత్రం వరకూ అదేదో కొత్త పండగలాగా ఫోన్లు వస్తూనే ఉన్నాయి. కిరణ్ ఆనం దానికీ, ఉషోదయ ఆశ్చర్యానికి అంతేలేదా రోజు.

తన ఫ్రెండ్ ఫోన్ చేసి ''ఏమిటో ఎవరో స్వామి వచ్చి తోటలో పాయింట్ చూపెట్టాడట. అందులో నీళ్ళు పడ్డాయిట'' అని అడిగింది.

నాస్తికత్వానికి, నమ్మకానికి మధ్య స్థితి వచ్చేసింది. ఉషోదయకు అహం దెబ్బతినడం ఇష్టం లేకపోయింది.

''స్వామి అంటే స్వామే కాదు. అంతకుముందు మా అన్నయ్య ఫ్రెండ్ జియాలజిస్ట్ ఒకాయన వచ్చి ఆ పాయింట్ చూపెట్టాడు. అదే పాయింట్ ఇతను కూడా చూపెట్టాడంతే'' అని చెప్పాక మనసు సంతృప్తి పడింది.

మరుసటిరోజు స్వామిని పిలిపించి డబ్బు ఉషోద యకిచ్చి తాంబూలంలో పెట్టివ్వమన్నాడు కిరణ్. ఇవ్వ బోయిన ఉషోదయను ఆపి ఐదువేల కట్టలో రెండు వందలు మాత్రం తీసుకుని ''ఇంకా పదా రు రూపాయలివ్వండి చాలు'' అన్న అతని మాటలకు నమ్మకానికీ, 'అపనమ్మకానికీ మధ్య ఉక్కిరి బిక్కిరి అయ్యింది ఉషోదయ.

''ఏవండీ. యూకలిప్టస్ తోటలోనూ అతన్ని పిలుచుకు వచ్చి పాయింట్స్ చూపించమనండి'' అని అన్న తన భార్యను ఆశ్చర్యంగా చూశాడు. కొంచెం సిగ్గు పడి తలదించుకుందామె.

''మీరే చెప్పారుగా ఏదైనా పని జరుగుతుందంటే ఒక్కోసారి మనకిష్టంలేని పనులు కూడా చెయ్యాలని'' అంది. తనెందుకు ఆ స్వామిని నమ్ముతోందో వివరణ ఇస్తూ ''సరే'' అని తలూపాడు కిరణ్.

ఆ తరువాత ఒకటి తర్వాత ఒకటి ఐదు బోర్లు వేశారు మొదటిసారి జరిగిన తతంగమంతా చేసి. ఒక్క చోట కూడా నీళ్ళు పడలేదు. పైగా లక్షా ఇరవై వేల వరకూ మట్టిలో పోసినట్లయింది. మొదటి బోరు ఎలా పడింది. ఇవెందుకు పడలేదు అనే విషయం ఆలోచించినా అర్థం కాలేదు ఉషోదయ, కిరణ్‌లకు.

మొదటిది ఏదో గుడ్డిదెబ్బగా పడిందని తరువాత సహజంగానే నీళ్ళు లేక పడలేదనీ సైంటిఫిక్ రీజన్ వెతికినా నీళ్ల కోసం వాళ్లలో ఉన్న తపన, అవసరం, ఇంకో అపనమ్మకాన్ని దెబ్బతీసి తీరతాయని మాత్రం స్పష్టంగా అర్థమయిందిద్దరికీ. ★

**శ్రీలత**